వచ్చింది. కానీ టీవీ సీరియ సంగతేమైందో మాత్రం తెలియలేదు. ఇక తెలి ందేమో కూడా! ఏదేమైనా... అవతలి వ్యక్తి ంమర్థతని చూడ కుం ప్రాసీడయిపోవడం పొరపాటయితే... ఒక్కో సారి ఎదుటివాళ్ళ శక్తి సామర్థ్యాల మీదే మన జయ పజయాలు ఆధారపడుంటాయన్నది పచ్చి నిజం అన్న సంగతి నాకు అప్పుడే అర్థమయింది.

**-ఎ.కె.వి.రత్నమాల**
**(హైదరాబాద్)**

# నిజాయితీకి ప్రతిఫలం

గణేశం నిండా పదారే )యినా దాట కుండానే ఏదో పన్లో చేర ంనుకున్నాడు. మరీ ఇంత చిన్న వయ స్సులోనే పని చూసుకోడమేంటి? హా ుగా చదువు కుని, ఓ మంచి వుద్యో ం చూసు కుని ఆ తర్వాత పెళ్ళి చేసుకుని పెళ్ళాం పిల్లలతో హాయి గా గడిపే యాలిగానీ ఇప్పుడే భార మీదేస్కోవడ మేంటి? అని ముక్కు ంద వేలేస్కుం టారెవరైనా!

తనకి పదిహేనేళ్ళు వచ్చేస కే తండ్రి ఈశ్వ రయ్య గుండెజబ్బుతో చనిపో డం విచారకరం. గణేశం, తల్లి పార్వతమ్మ దిక్కు లేనోళ్ళుగా మిగిలి పోయారు. కూలిపని చేస్కుం ూ తనను పదో తరగతి దాకా చదివించాడు తం ి. ఆ తర్వాత పై చదువులు చదువుకోవాలంటే ఈ రోజుల్లో సామా న్యుడికి నెత్తిన పిడుగు పడ్డట్టే! అందులోనూ గణేశం తండ్రిలేని వాడాయే!

కన్నతల్లి ఆరోగ్యం అం ంత మాత్రమే. బీడీలు చేస్కుంటూ సంపా ంచే నాల్గురాళ్ళూ ఇద్దరికీ రెండు పూటలా నా వేళ్ళూ లోపలికి పోవడానికే సరిపోదు.


'ఒక్కగానొక్క కొడుకునీ ంచి పోషించి వాడి కో దారి చూపించడం నావల్లకా ప్పుడు నా బుజ్జినా యన జీవితం సుఖంగా సాగ ట్లా?' అంటూ కన్నీరు కార్చని క్షణం లేదు పా ్వతమ్మకి. దాంతో పార్వతమ్మ ఆరోగ్యం రోజురో కీ మరింత క్షీణిం చిపోవడం చూసి-

'అమ్మా! నేనింక చదువు ను. ఏదైనా పన్లో చేరతా' అంటూ గణేశం అదే ిగా అంటూంటే 'నాయనింత కడుపునిండా అ మైనా తింటాడు' అనుకుని ఇష్టంలేకపోయినా- సరే నీ ఇష్టంరా అబ్బీ' అన్నమాట తల్లి నో రాగానే 'కన్నతల్లి కింత తిండైనా పెట్టొచ్చు. జ ్మనిచ్చిన తల్లి ఆక లితో అలమటిస్తూ కళ్ళముంద మానసికంగానూ, శారీరకంగానూ కృంగికృశిం ోతుంటే కన్నకొ డుగ్గా నేనెంతకాలం సహించ ను?' అనుకుని తల్లి కాళ్ళమీద పడి నిమ్మళంగ ేచాడు గణేశం.

"ధైర్యంగా వుండమ్మా! ్రోజులు పట్నం పోయొస్తా. ఏదైనా పని దొరక్క ేదు. బెంగటిల్లద్దు సుమా" అంటూ ధైర్యం ెప్పాడు కొడుకు గణేశం.

తను స్కూలుకెళ్తున్నప్పు ం అప్పుడప్పుడు 'ఏదైనా కొనుక్కుని తిన్రా గణేశం' అంటూ తండ్రి ఇచ్చిన చిల్లర డబ్బులన్నీ దాచుకున్నాడేమో! ఇప్పు దంతా తల్లి చేతిలో పెట్టేసరికి ఆశ్చర్యాన్నీ, ఆన ందాన్నీ రంగరించి 'ఈ డబ్బంతా ఎక్కడి దిరా గణేశం?' అంటూ తల్లి గట్టిగా అడిగేసరికి

విషయమంతా కక్కేశాడు చిన్నినాయన. అంతా లెక్కపెడితే వెయ్యి పైనే వున్నాయి.



పెల్లెంత బాధగా వున్నా తెచ్చుకున్న ఆనం దాన్ని అభినయిస్తూ తల్లికి టాటా చెప్తూ తొంద రగా వచ్చేస్తానంటూ వేగంగా వెళ్ళిపోయ్యాడు గణేశం అక్కడి నుండి.

★ ★ ★

'చూడు గణేశం! నేను ఇంటికెళ్ళాల్సిన పనుంది. రావడానికో గంట పట్టొచ్చు. నేనొచ్చే దాకా షాపులో వుండు'' అంటూ వెళ్ళిపోయాడు యజమాని వైకుంఠం.

షాపులో వుండమని చెప్పాడు సరే! అసలు గళ్ళాపెట్టెలో ఎంత డబ్బుందో తను చెప్పనూ లేదు నేను అడగనూ లేదు. ఆ తర్వాత వుండాల్సి నదానికంటే తక్కువుందేంటని నన్ను నిలదీస్తే నా గతేం కాను?' ఎందుకైనా మంచిదని గళ్ళాపెట్టె మెల్లగా తెరచి చూసాడు గణేశం. కళ్ళు చెదరిపో యేలా గళ్ళాపెట్టెనిండా యాభైనోట్లూ వంద నోట్లూ చిందరవందరగా పడున్నాయి. తన పేదరి కాన్ని ఈ డబ్బు చెదరగొట్టేస్తుందని గణేశానికి తెలుసు. అందరిలా భియ్యేల్యూ, ఎమ్మేలూ చదు వుకోకపోయినా, 'పరులసొమ్ము పాము వంటిది' అని మాత్రం శ్రద్ధగా చదువుకున్న గణేశం ఏమైనా గళ్ళాపెట్టె తెరవడం చాలా తప్పని పాపభీతితో పశ్చాత్తాపపడి పరిహారార్థం తన జేబులో వున్న పదినోటుని కూడా అందులో పెట్టేసాడు.

'ఇంటికెళ్ళి భోజనం చేసి త్వరగా వచ్చేయాలి' అంటూ గణేశాన్ని పంపేసి తను లెక్కబెట్టి గళ్ళాపె ట్టెలో పెట్టిన మొత్తం సరిగా వుందో లేదో లెక్క చూస్కుని, పది రూపాయలు అదనంగా వుండ డంతో జరిగిన విషయాన్ని అంచనావేసి ఆశ్చర్యపో యాడు యజమాని వైకుంఠం. అందుకు ప్రతిఫ లంగా-

"పిల్లల్లేని నాకు, నా ఆస్తికి వారసుడివి నువ్వేరా గణేశం!" అంటూ కొంత డబ్బిచ్చి, "మీ అమ్మగా రిని కూడా ఇక్కడికే తీస్కొచ్చేయ్. మంచి డాక్టర్‌కి చూపించి వైద్యం చేయిద్దాం" అని యజమాని అంటుంటే, అమాంతం ఆయన కాళ్ళమీద పడి ఆనందంతో ఇంటిముఖం పట్టాడు గణేశం.

**-కొడుకుల సూర్యసుబ్రహ్మణ్యం**
**(జగిత్యాల)**